సీపీఐ నేత మాకిరెడ్డి దేముడు సేవలు మరువలేనివి

విశాలాంధ్ర - నర్సీపట్నం: నర్సీపట్నం మండలం గబ్బాడ గ్రామంలో సీపీఐ, రైతు ఉద్యమ నేత కామ్రేడ్ మాకిరెడ్డి దేముడు 2వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఉమ్మడి విశాఖ జిల్లా సీపీఐ సీనియర్ నాయకులు, రైతు ఉద్యమ నేత కామ్రేడ్ మాకిరెడ్డి దేముడు స్థూపం వద్ద సీపీఐ జిల్లా కార్యదర్శి మాకిరెడ్డి రామునాయుడు, సిపిఐ సీనియర్ నాయకులు రావు జగ్గారావు, ప్రజాసంఘాలు నాయకులు, బంధు మిత్రులు, ప్రజానాట్యమండలి పాటలతో జోహార్లు అర్పిస్తూ ఘనంగా నివాళులర్పించారు. ఆయన స్వగృహం వద్ద కామ్రేడ్ దేముడు ఫొటోకు పూలమాలతో జోహార్లు అర్పించారు. వర్ధంతి సభ రైతు సంఘం సీనియర్ నాయకలు గంగా భవాని అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా మాకిరెడ్డి రామునాయుడు మాట్లాడుతూ గబ్బాడ గ్రామంలో కామ్రేడ్ దేముడు ఎర్రజెండా పక్షాన నిలబడి పంచాయతీ స్థాయి నుండి జిల్లా రైతు ఉద్యమాల వరకు ప్రజా పరిపాలనతో అనేక భూ పోరాటాలు నిర్వహించారన్నారు. ఆయన పోరాటాలను గుర్తు చేసుకుంటూ మనమంతా విద్య, వైద్యం ప్రభుత్వ రంగ సంస్థలు కాపాడుకోవాలని అన్నారు. అనకాపల్లి, బాపట్ల సిపిఐ జిల్లా కార్యదర్శిలకు దేముడు 2వ వర్ధంతి స్ఫూర్తితో ప్రజాదరణ పొందాలని శాలువాతో సత్కారం చేసారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్రనాయకులు బాలేపల్లి వెంకటరమణ, బాపట్ల జిల్లా కార్యదర్శి సింగర్ కొండ, జిల్లా సహాయ కార్యదర్శి రాజాన దొరబాబు, జి.గురుబాబు, డిసిహెచ్ క్రాంతి, కొయ్యూరు మండల జడ్పిటిసి వారా నూకరాజు, రాజాన దొరబాబు, ఎల్.వి.రమణ, మండల కార్యదర్శిలు లక్ష్మి, అంక రెడ్డి చిన్ననాయుడు,జి.రాధాకృష్ణ ప్రజానాట్య మండలి నాయకులు రాజు, సత్యనారాయణ గ్రామంలో ఉన్న ప్రజా రాజకీయ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

యలమంచిలి ప్రభుత్వ పెన్షనర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం - సంఘ అధ్యక్షునిగా సిహెచ్ సోమేశ్వరరావు

విశాలాంధ్ర - యలమంచిలి: యలమంచిలి తాలూకా పరిధి ప్రభుత్వ పెన్షనర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గ కమిటీ ఎన్నిక శుక్రవారం ఏకగ్రీవంగా జరిగినట్లు సంఘ అధ్యక్షులు సిహెచ్ సోమేశ్వరరావు తెలిపారు. శుక్రవారం పట్టణంలోని ఎన్జీవో హెూంలో నూతన కార్యవర్గ ఎన్నిక జరిగింది. ఎన్నికల అధికారిగా ప్రభుత్వ పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా కోశాధికారి కే.సత్యారావు ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. సంఘ అధ్యక్షునిగా మరోసారి చంద్రమౌళి సోమేశ్వరరావు అధ్యక్షునిగాను, గౌరవ అధ్యక్షునిగా కె.వందనం, అసోసియేట్ ప్రెసిడెంట్‌గా కెఎస్ సన్యాసిరావు, జనరల్ సెక్రటరీగా జి.సాంబమూర్తి, ఆర్గనైజింగ్ సెక్రటరీగా పి.చిట్టిబాబు, ట్రెజరర్‌గా కె.కామేశ్వరరావు, ఉపాధ్యక్షులుగా బి.నరసింహమూర్తి, ఏపీజే జగన్నాథం, ఎన్.సూర్య నారాయణ, జాయింట్ సెక్రటరీలుగా వి.లక్ష్మణరావు, జి.సత్యనారా యణ, ఎస్ఎన్ఎస్ మని, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా 20 మందితో నూతన కార్యవర్గం ఎన్నికైనట్లు ఆయన తెలిపారు.

ఉపయోగంలో ఉన్న టానిక్‌లు పారబోసిన 104 సిబ్బంది

విశాలాంధ్ర - పాయకరావుపేట: ఉపయోగంలో ఉన్న టానిక్ లను 104 సిబ్బంది పారబోసిన సంఘటన స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చోటుచేసుకుంది. జ్వరం, జలుబు, దురదలు, కళ్ళు మంటలకు ఉపయోగించే లెవో సిట్రిజన్ టానిక్ లు నాలుగు బాక్సులు శిథిలమైన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనం ఆవరణలో పడవేసి ఉన్నాయి. మరో రెండు సంవత్సరాలు పాటు వీటి వినియోగించుకునేందుకు అవకాశం ఉన్నప్పటికీ వృధాగా పడవేశారు. అసలే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మందులు అంతంత మాత్రంగా ఉంటే, సిబ్బంది ఉన్న మందులు వృధాగా పడేస్తున్నారు. సుమారు నెలరోజుల నుంచి టానిక్ లు ఇక్కడ వృధాగా ఉన్నట్లు చెబుతున్నారు. ఈ విషయమై ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి సుభాష్ ను ప్రశ్నించగా టానిక్ లు గొడిచెర్ల ప్రాథమిక ఆరోగ్యం పరిధిలో పంపిణీ చేసేందుకు 104 సిబ్బంది అక్కడ ఉంచినట్లు తెలిపారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని, ఇటువంటి సంఘటన పునరావృతం కాకుండా చూస్తానని తెలిపారు.

కిష్టారాయుడు పేట కల్వర్టు నిర్మించాలి: సీపీఐ

విశాలాంధ్ర - దేవరాపల్లి: మండల ప్రధాన కేంద్రం నుండి కొత్తవలసను కలుపుతూ నిర్మించిన ప్రధాని రహదారిలో కిష్టారాయుడిపేట జంక్షన్ వద్ద ఉన్న కల్వర్టు కూలిపోవడంతో నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలని సీపీఐ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. సీపీఐ దేవరపల్లి మండల కార్యదర్శి వేమల కన్నబాబు మాట్లాడుతూ ఈ కల్వర్టు కూలిపోవడం వలన దేవరపల్లి, కె.కోటపాడు, వేపాడ, అనంతగిరి మండలాలకు సంబంధించిన విద్యార్థులు, ఉపాధ్యాయులు ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. దేవరపల్లి నుండి 12 కిలోమీటర్లు విద్యార్థులు, టీచర్స్ ప్రయాణానికి ఆటోలు సరైనా సమయానికి రాకపోవడం బస్సు సౌకర్యాలు లేకపోవడం వలన అనేక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత విద్యార్థి సమైక్య ఏఐఎస్ఎఫ్ కె.కోటపాడు మండల మండల అధ్యక్షులు గొవ్వ చైతన్య, కె.రాంబాబు, టీచర్ నవీను, సాయి, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

డ్వాక్రా మహిళలకు ఉచితంగా ఎగ్ కార్టు: ఎమ్మెల్యే కొణతాల

విశాలాంధ్ర - కశింకోట: చిరు వ్యాపారాలను ప్రోత్సహించడంలో భాగంగా డ్వాక్రా మహిళలకు ఉచితంగా రూ.50 వేల విలువైన ఎగ్ కార్టును కూటమి ప్రభుత్వం అందిస్తోందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన కసింకోట గ్రామంలో డ్వాక్రా మహిళ లబ్ధిదారులైన బుద్ధ సుబ్బలక్ష్మికి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ, రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ చేతుల మీదుగా ఎగ్ కార్ట్‌ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 2025-26 ఏడాదికి రాష్ట్రవ్యాప్తంగా 1,000 మందికి ఎగ్ కార్టను అందించడమే కూటమి లక్ష్యం అన్నారు.మొదటి విడతగా రాష్ట్ర ప్రభుత్వం 250 ఎగ్ కార్టును నెక్ సరఫరా చేసిందన్నారు. ఒక్కోదాని విలువ రూ.35 వేలు ఉంటుందన్నారు. గుడ్లతో వివిధ రకాల వంటకాలు చేసేందుకు అవసరమైన రూ.15 వేల విలువైన వస్తు సామగ్రినీ ప్రభుత్వం ఇస్తుందన్నారు. వీటితో డ్వాక్రా మహిళలు నెలకు రూ.20 వేల చొప్పున ఆదాయాన్ని ఆర్జించవచ్చన్నారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి లక్ష్మిసుభాషిణి, డిప్యూటీ ఎంపీడీవో ధర్మారావు,ఏపీఓ నడిపూడి పార్వతి ,కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

IN THE HONOURABLE COURT OF THE 10TH ADDITIONAL DISTRICT JUDGE cum (MACT) AT ANAKAPALLE

MVOP NO 664/2024

BETWEEN

Pilla Surya Kumari and 3 others ...Claimants.

AND

puttapalli Madhu AND 2 OTHERS .... RESPONDENTS.

NOTICE

To,
RESPONDENT-2
Sri Sai Rama Tractors represented by pradhana Rajendra Prasadh. S/O (late) Ramarao. aged about 50 years. Door No 7-79/3.opp NGOS colony. A.M.A.L College Junction. Anakapalle. Anakapalle District.

PLEASE TAKE NOTICE IN THE ABOVE MVOP POSTED TO DT11-8-2025 AT 10:30AM BEFORE THE HONOURABLE COURT IN PERSON OR THROUGH YOUR ADVOCATE. FAILING WHICH THE MATTER WILL BE DECIDED EXPARTE.

P.GANGADHAR
ADVOCATE
ANAKAPALLE.
cell:-9963164634

సివిల్ కానిస్టేబుల్‌గా ఎంపికైన చోడవరం యువకుడు

విశాలాంధ్ర - చోడవరం: చోడవరానికి చెందిన నేమాల చంద్రశేఖర్, ఉమ్మడి విశాఖ జిల్లాలో 19 వ ర్యాంకుతో సివిల్ కానిస్టేబుల్‌గా ఎంపిక కాబడ్డాడు. శుక్రవారం వెలువడిన పోలీస్ కానిస్టేబుల్ ఫలితాల్లో చంద్రశేఖర్ సెలెక్ట్ అయినట్లు తెలిపారు. పోలీస్ కానిస్టేబుల్ పరీక్షల్లో ఉమ్మడి విశాఖ జిల్లాలో 200మార్కు కి గాను చంద్రశేఖర్‌కు 143 వచ్చాయి. చోడవరంలో పెయింటర్ గా పనిచేస్తున్న నేమాల నరసింగరావు కుమారుడు చంద్రశేఖర్. గతంలో చోడవరంలో వాలంటీర్ గా పనిచేసేవాడు. పేద కుటుంబం నుండి వచ్చిన ఇతను ఎంబిఎ వరకు చదివాడు. ప్రభుత్వ అధికారిగా కొలువు సాధించాలన్నది ఆ యువకుడి ఆశయం.

7 వరకు తల్లిపాల వారోత్సవాలు

విశాలాంధ్ర - కే.కోటపాడు: ప్రపంచ తల్లి పాల వారోత్సవాలు ఆగస్టు ఒకటి నుండి ఏడవ తేదీ వరకు నిర్వహిస్తున్నామని ఐసిడిఎస్ పిఓ పి.లలిత కుమారి అన్నారు. శుక్రవారం స్థానిక 50 పడకల ఆసుపత్రిలో గైనిక్ వార్డులో ఉన్న నవజాత శిశువు తల్లులకు తల్లిపాల విశిష్టతపై అవగాహన కలిగించారు. తల్లిపాలు అందించడం వల్ల బిడ్డ ఆరోగ్యంగా ఉండటమే కాకుండా తల్లి కూడా శారీరకంగా మానసికంగా దృఢంగా తయారవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిబ్బంది సుశీల, అనిత, కళ్యాణి, రాములమ్మ, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ



విశాలాంధ్ర- సబ్బవరం: ఇంటి పెద్ద దిక్కును కోల్పోయి నిరాశ్రయులైన నిరుపేదలను ఆదుకునేందుకు కూటమి ప్రభుత్వం సబ్బవరం మండలంలో 138 స్పౌజ్ పెన్షన్లు మంజూరు చేయగా మొగలిపురం గ్రామంలో ఐదు పెన్షన్లను ఏపీ ఆయిల్ ఫెడ్ చైర్మన్, విశాఖ పార్లమెంట్ అధ్యక్షులు, పెందుర్తి నియోజకవర్గం ఇంచార్జ్,మాజీ ఎమ్మెల్యే గండి బాబ్జి, గ్రామ సర్పంచ్ గండి అరుణ లబ్ధిదారులకు అందజేశారు. పెదనాయుడుపాలెం గ్రామంలో పంచాయతీ టిడిపి కమిటీ అధ్యక్షుడు పూతల కనక, బంగారమ్మపాలెంలో సర్పంచ్ డాడీ లావణ్య కన్నంనాయుడు, రావులమ్మపాలెం గ్రామంలో జనసేన నాయకులు సబ్బవరపు రమణ, పల్లా రమణ పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు తమరాన బంగారు నాయుడు, అంగటి నానాజీ, గండి నరేష్, సత్యం, బైలపూడి రాంబాబు, రొంగలి దేముడు బాబు, సబ్బవరపు నరసింహమూర్తి, సబ్బవరపు నాగేంద్ర, కిల్లి వెంకట సత్యనారాయణ, లెక్కల అప్పలనాయుడు పాల్గొన్నారు.

వి.మాడుగుల: మాడుగుల ఎంపీడీవో కొంకి అప్పారావు ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం మాడుగులతో పాటు సత్యవరం, జేడి.పేట, పొంగలిపాక, కింతలి వల్లాపురం గ్రామాలలో పింఛన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. మొత్తం 23 సచివాలయాలకు సంబంధించి 11,580 మందికి 5 కోట్ల 17 లక్షల 60,500 రూపాయలు నగదును పంపిణీ చేసినట్లు ఎంపిడిఓ తెలిపారు. అలాగే కొత్తగా మంజూరైన పింఛన్లు 137 మందికి పంపిణీ చేశామని తెలియజేశారు.

అచ్యుతాపురం: అభివృద్ధి, సంక్షేమమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్, రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం మండల కార్యాలయంలో లబ్ధిదారులకు వారి చేతుల మీదుగా కొత్త పింఛన్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు బైలపూడి శ్రీరామదాసు, ద్వారపురెడ్డి బాబ్జి, ధర్మిరెడ్డి నాయుడుబాబు, ప్రగడ జూనియర్ నాగేశ్వరరావు, ప్రగడ రాజు, లాలం నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ఇంటి ముట్టడి కేసులో నిర్దోషులుగా అగ్రిగోల్డ్ బాధితులు

కేసు కొట్టేసిన కోర్టు

విశాలాంధ్ర - అనకాపల్లి: అగ్రిగోల్డ్ కస్టమర్ ఏజెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర సమితి పిలుపుమేరకు 2019సం.లో అప్పటి అనకాపల్లి ఎమ్మెల్యే పీలా గోవిందా సత్యనారాయణకు వినతిపత్రం ఇచ్చేందుకు వెళ్లిన బాధితులపై అప్పటి పోలీసులు, ఎమ్మెల్యే ఇల్లు ముట్టడించారని, రాకపోకలకు అంతరాయం కలిగించారని, సీపీఐ అనకాపల్లి పట్టణ కార్యదర్శి వైఎన్ భద్రం, అగ్రిగోల్డ్ బాధితుల సంఘం అధ్యక్ష కార్యదర్శులు కర్ణం మాణిక్యాలరావు, మొల్లేటి గోపాల రమణ, కోన లక్ష్మణ, యన్నంశెట్టి సూరిబాబు, జెర్రిపోతుల దుర్గారావు,

పొలమరిశెట్టి శేషు, ఎస్ అప్పారావు, లను అదుపులోకి తీసుకొని వారిపై అనకాపల్లి 11వ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టులో కేసు నమోదు చేశారు. నిందితులపై మోపిన నేరానికి పోలీసులు సరైన సాక్ష్యం నిరూపించ లేనందున ఆరు సంవత్సరాల తర్వాత శుక్రవారం న్యాయమూర్తి కేసును కొట్టివేశారు. బాధితులు తరఫున యువ న్యాయవాది కనిశెట్టి సురేష్ బాబు వాదించారు.

ఘనంగా కామ్రేడ్ ఆల్తి అప్పలనాయుడు వర్ధంతి

విశాలాంధ్ర - గజపతినగరం: గజపతి నగరం ఏఐటీయూసీ నాయకులు, మాజీ సీపీఐ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ కీర్తిశేషులు ఆల్తి అప్పలనాయుడు ఐదవ వర్ధంతిని శుక్రవారం స్థానిక నీళ్ల ట్యాంకు ఆవరణలో పార్టీ నియోజకవర్గ కార్యదర్శి పురం అప్పారావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరమైన సీపీఐ జిల్లా కార్యదర్శి ఒమ్మి రమణ ముందుగా ఆల్తి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఒమ్మి రమణ మాట్లాడుతూ అప్పలనాయుడు పార్టీకి, ప్రజలకు, కార్మికులకు చేసిన సేవలను కొనియాడారు. గజపతి నగరంలో పెత్తందారులు చేత ఇబ్బందులు ఎదుర్కొన్న కార్మికులకు రక్షణ కల్పించారని ఆయన చేసిన సేవలను కొనియాడారు. అనంతరం ఏరియా కార్యదర్శి పురం అప్పారావు మాట్లాడుతూ ఆయన లేని లోటు తీరనిదని, పార్టీని ముందుకు తీసుకునే వెళ్లే బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గజపతినగరం బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు బెల్లాన శ్రీను, వైస్ ప్రెసిడెంట్ కోట అప్పారావు, సెక్రటరీ మంత్రి రామారావు, కోశాధికారి సురేష్, మార్కెట్ కళాశీ యూనియన్ నాయకులు సంగిరెడ్డి నారాయణరావు, దాసరి ఆదినారాయణ, కేరళ మేస్త్రి, తదితరులు పాల్గొన్నారు.

నేడు అన్నదాత సుఖీభవ- పిఎం కిసాన్: కలెక్టర్

విశాలాంధ్ర - విజయనగరం: రాష్ట్ర వ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా ప్రారంభం కానున్న అన్నదాత సుఖీభవ కార్యక్రమం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకాశం జిల్లాలో ప్రారంభం చేయనున్నారని అదే సమయంలో జిల్లాలో 7 నియోజకవర్గాల్లో అన్నదాత సుఖీభవ ప్రారంభం కానున్నట్లు కలెక్టర్ బిఆర్ అంబేద్కర్ తెలిపారు. జిల్లాలో ఏడు నియోజకవర్గాల్లో 2,19,503 మంది రైతు కుటుంబాలకు లబ్ధి చేకూరుతుందని అన్నారు. మొత్తం 152.45 కోట్లు రూపాయిలు రైతుల ఖాతాల్లో జమ కానున్నాయని అన్నారు. జిల్లాలో జరిగే సమావేశాల్లో స్థానిక ప్రజా ప్రతినిధులు, శాఖల అధికారులు, రైతులు, వ్యవసాయ శాస్త్రవేత్తలు భాగస్వాము లవుతారని తెలిపారు. విజయనగరం నియోజక వర్గం చెల్లూరు, గజపతినగరం - అగ్రికల్చర్ మార్కెట్ యార్డ్, బొబ్బిలి- ఎంపీడీఓ కార్యాలయం దగ్గర, చీపురుపల్లి-డికే పాల వలస, కొత్తవలస ఎంపీడీఓ కార్యా లయం వద్ద, నెల్లిమర్ల- ఎంపీడీఓ డెంకాడ వద్ద, రాజాం - ఎస్ఆర్ కల్యాణమండపం వద్ద అన్నదాత సుఖీభవ ప్రారంభత్సవ కార్యక్ర మాలు జరుగుతాయని అన్నారు.

పైడితల్లమ్మ దేవాలయంలో కుంకుమ పూజలు

విశాలాంధ్ర - విజయనగరం టౌన్: శ్రావణ మాసం రెండవ శుక్రవారం కావడంతో పట్టణంలోని శ్రీ పైడితల్లి అమ్మవారి ఆలయానికి ఉదయం నుండే భక్తులు పోటెత్తారు. చదురు, వనం దేవా లయాలలో ప్రత్యేక పూలతో అలంకరణలు చేయడంతో ఆ ప్రాంగణం శోభాయ మానమైంది. చదురు గుడి అమ్మవారి దేవాలయంలో ఆలయ సహాయ కమిషనర్, కార్యనిర్వాహణాధికారి కె.శిరీష ఆధ్వర్యంలో వేద పండితులు తాతా రాజేష్ శర్మ, సాయి కిరణ్ శర్మ, అర్చక నాగేంద్ర శర్మ చేతుల మీదుగా విశిష్ట కుంకుమార్చనలు నిర్వహిం చారు. దేవాలయంలోకి విచ్చేసిన భక్తులకు ఆలయ అర్చకులు ఏడిద వెంకట రమణ, పూజారి బంటుపల్లి వెంకటరావు, ధనుంజయ్ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో కె.శిరీష మాట్లా డుతూ శ్రావణమాసం సందర్భంగా పైడితల్లి అమ్మవారి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నా మన్నారు. ప్రతి మంగళవారం ఉదయం నాలుగు గంటలకు పంచామృతా భిషేకం, ప్రతి శ్రావణ శుక్రవారం విశిష్ట కుంకుమార్చనలు, శ్రావణ పౌర్ణమి రోజున స్వర్ణ పుష్పార్చన, ప్రతిరోజు విశిష్ట కుంకు మార్చన, శ్రీచక్రార్చన పూజా కార్య క్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. దేవాల యం వద్ద ఎటువంటి ఇబ్బందులు తలెత్త కుండా ఆలయ సూపరింటెండెంట్ వైవి రమణి, సీనియర్ అసిస్టెంట్ ఏడుకొండలు, జూనియర్ అసిస్టెంట్ రమేష్ పట్నాయక్, దేవాదాయ శాఖ అధికారులు చర్యలు చేపట్టారు.

అర్హులందరికీ పింఛన్లు అందించడమే కూటమి లక్ష్యం

విశాలాంధ్ర - గుర్ల: ఎన్టీఆర్ భరోసా పథకం కింద సామాజిక భద్రతా పింఛన్లు అర్హులైన వారందరికీ అందిస్తున్నా మని ఎమ్మెల్యే కిమిడి కళావెంకటరావు అన్నారు. పెనుబర్తి గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీలో ఆయన పాల్గొని మాట్లాడారు. పింఛను తీసుకుంటున్న భర్త చనిపోతే భార్యకు పింఛన్ ఇచ్చే విధానాన్ని గత వైసీపీ ప్రభుత్వం విస్మరించిందన్నారు. కూటమి అధికారంలోకి రాగానే దానిని అమలు చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ ఆర్గనైజర్ సెక్రటరీ వెన్ని సన్యాసినాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు సి.హెచ్.మహేశ్వరరావు, సంచాన సన్యాసినాయుడు, మండల అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

బొబ్బిలి: రాష్ట్రంలో నిరుపేదలు, వృద్ధులు, వితంతువుల కష్టాలను తీర్చేందుకు ప్రతీనెల 1వ తేదీన పింఛను అందించడం జరుగుతోందని ఎమ్మెల్యే బేబీ నాయన అన్నారు. బొబ్బిలి నియోజకవర్గంలో కొత్తగా 787 వితంతు పింఛన్లు మంజూరు కాగా బొబ్బిలి మండలం, గున్నతోటవలస గ్రామంలో ఎమ్మెల్యే బేబీనాయన పాల్గొని లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో స్వర్గీయ నందమూరి తారక రామారావు హయాంలో తొలిసారిగా పింఛను ప్రవేశపెట్టిన ఘనత టీడీపీకే దక్కుతుం దన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి అల్లాడ భాస్కరరావు, మండల టీడీపీ అధ్యక్షులు వాసిరెడ్డి సత్యనారాయణ, గున్నతోటవలస సర్పంచ్ సింగనపల్లి ఈశ్వరరావు, ఎంపీడీవో రవి కుమార్ పాల్గొన్నారు.

పూసపాటిరేగ: మండలం కనిమెట్ట గ్రామ పంచాయతీలో స్పౌజ్ పెన్షన్లను జనసేన మండల అధ్యక్షులు జలపారి అప్పుదుదొర (శివ) లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రతినిధి కూనిశెట్టి గోవిందరావు, కూటమి నాయకులు జలపారి శ్రీనివాసరావు, ఉక్కుడు తౌడు, డొప్ప జోగులు, కూనిశెట్టి సతీష్, జలపారి సత్యనారాయణ, మర్రి నూకరాజు, చింతపల్లి సంతోష్, రాయపురెడ్డి అప్పన్న, శాంతాటి రాంబాబు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

తల్లిపాలతో బిడ్డకు ఆరోగ్యం

విశాలాంధ్ర-జామి: మండలంలోని అలమండ గ్రామంలోని అంగన్వఆడీ కేంద్రం-6లో స్థానిక పిహెచ్‌సి సిబ్బంది ఆద్వర్యంలో శుక్రవారం ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను ప్రారంభించారు. ఈసందర్భంగా తల్లులకు హెల్త్ విజిటర్స్ కె.మత్యాలమ్మ, ఎఎల్‌హెచ్‌వి కె. పుష్పలతలు తల్లిపాల విశిష్టతను వివరించారు. తల్లిపాలు బిడ్డకు రోగనిరోదక శక్తిని ఇస్తుందని, ఇన్‌ఫెక్షన్ బారిన పడకుండా కాపాడుతుందని తెలిపారు. అలాగే తల్లిబిడ్డల మధ్య అనుబంధాన్ని పెంచుతుందని, తల్లిని రక్తస్రావంనుంచి కాపాడుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో ఆశా ఎ.బద్రాక్షి, అంగన్వాడీ సిబ్బంది రమణమ్మ, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

శృంగవరపుకోట రూరల్: కొట్టాం సెక్టార్ ఐసిడిఎస్ ఆధ్వర్యంలో మండలంలోని ధర్మవరంలో ఐదు కేంద్రాలలో, మామిడిపల్లి అంగన్వాడీ కేంద్రాలలో తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చంటి పిల్లల తల్లులకు తల్లిపాలు యొక్క ఉపయోగాలు గురించి సెక్టార్ ఇన్‌చార్జ్ లక్ష్మి వివరించారు. చంటి పిల్లలకు తల్లిపాలు శ్రేష్టమని ఈ సందర్భంగా ఐసిడిఎస్ కొట్టం సెక్టర్ అధికారి తెలిపారు.

శక్తి యాప్‌పై అవగాహన

విశాలాంధ్ర - డెంకాడ: విద్యార్థినులు తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని ఎస్ఐ సన్యాసినాయుడు అన్నారు. శుక్రవారం అక్కివరం ఆదర్శ పాఠశాలలో శక్తి యాప్‌పై విద్యార్థినిలకు అవగాహన కల్పించారు. మొబైల్ ఫోనులో శక్తి యాప్ నిక్షిప్తమై ఉంటే ఆపద సమయంలో రక్షణగా ఉంటుందన్నారు. శక్తి యాప్‌లో ఎస్ఓఎస్ బటన్ నొక్కినట్లయితే క్షణాల్లో పోలీసు బృందం మీరున్న ప్రాంతానికి చేరుకొని రక్షణగా నిలుస్తుందన్నారు. విద్యార్థినిలు తమ చదువులపై దృష్టి పెట్టుకుని చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ సిహెచ్ సంధ్య, పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

పెన్షన్లు సక్రమంగా పంపిణీ చేయాలి

విశాలాంధ్ర - టెక్కలి: మండలంలో పెన్షన్లు సక్రమంగా పంపిణీ చేయాలని పంపిణీలో అలసత్వం వహిస్తే మెమోలు జారీ చేయాల్సి ఉంటుందని తహశీల్దార్ హేమంత్‌కుమార్, ఎంపీడీఓ రాంబాబు సచివాలయ సిబ్బందికి సూచించారు. డోర్ టూ డోర్ వెళ్లి పెన్షన్ పంపిణీ కార్యక్రమం నిర్వహించాలని, అలా పంపిణీ జరగకుండా ఎక్కడో ఒక దగ్గర ఉండి ప్రజలను మీ దగ్గరకు రప్పించి పెన్షన్ పంపిణీ కార్యక్రమం జరిపించినట్లు తమ దృష్టికి వస్తే సహించేది లేదన్నారు.

టీడీపీ కార్యాలయంలో ప్రజా దర్బార్

విశాలాంధ్ర - రాజాం: మాజీ మంత్రి, టీడీపీ రాజాం నియోజకవర్గం ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్ శుక్రవారం రాజాం టీడీపీ కార్యాలయంలో 'ప్రజాదర్బార్' నిర్వహించారు. నియోజకవర్గం నుంచి ప్రజా సమస్యలపై వచ్చిన వినతులను ఎమ్మెల్యే స్వీకరించారు. త్వరలో వీటిని పరిష్కరిస్తామన్నారు. ఇప్పటికే గతంలో నిర్వహించిన ప్రజాదర్బార్‌లో వచ్చిన వినతులను 90 శాతం వరకు పరిష్కరించామన్నారు. ఫిర్యాదుల్లో అత్యధికంగా రోడ్లు, కాలువలు, రెవెన్యూ సమస్యలపై వినతులు స్వీకరించినట్లు తెలిపారు. అనంతరం కార్యకర్తే అధినేత కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశంలో మాట్లాడుతూ పార్టీ అధిష్టానం ఇచ్చిన మాట మేరకు కార్యకర్తే అధినేత అనే నినాదాన్ని ఆదరణలో పెట్టేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

పాఠశాలను సందర్శించిన డీఈఓ

విశాలాంధ్ర - మెరకముడిదాం: మండలంలోని గర్భాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను డీఈఓ యు.మాణిక్యాల నాయుడు సందర్శించారు. పాఠశాల రిజిస్టర్లను రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం పదవ తరగతి విద్యార్థులతో మమేకమై, వారి అభ్యసనా సామర్థ్యాలను పరీక్షించారు. విద్యార్థుల నోటు పుస్తకాలను కూడా పరిశీలించి తగు సూచనలు సలహాలు చేశారు. ఈ పరిశీలనలో గతేడాది మాదిరే పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించి జిల్లాను ప్రథమ స్థానంలో నిలబెట్టాలని ఉపాధ్యాయులను, విద్యార్థుల్ని కోరారు. అనంతరం ఎమ్మార్సీ భవనంలో రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గర్భాం పాఠశాల ప్రధానో పాధ్యాయులు బి.సూర్యనారాయణ, మండల రెండో విద్యాశాఖ అధికారి టి.ధర్మశ్రీ, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

టీడీపీ మండల అధ్యక్షుడుగా కర్రోతు ఏకగ్రీవ ఎన్నిక

విశాలాంధ్ర - భోగాపురం: భోగాపురం మండల టీడీపీ అధ్యక్షుడుగా కర్రోతు సత్యనారాయణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవారం నెల్లిమర్ల నియోజకవర్గ పరిశీలకుడు నజీర్ ఆధ్వర్యంలో భోగాపురం పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు, పార్టీ అనుబంధ కమిటీ సభ్యుల ఎన్నిక జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా మార్కెఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు హాజరయ్యారు. టీడీపీ సీనియర్ నాయకుడు కర్రోతు సత్యనారాయణను మండల పార్టీ అధ్యక్షుడుగా మార్కెఫెడ్ చైర్మన్ బంగార్రాజు ప్రతిపాదించగా మండల టీడీపీ నేతలంతా బలపరిచారు. సంపూర్ణ మద్దతు లభించడంతో పాటు వేరే ప్రతిపాదనలు లేనందున పార్టీ అధ్యక్షులుగా కర్రోతు సత్యనారాయణ ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు పరిశీలకుడు నజీర్ ప్రకటించారు. అలాగే మండల తెలుగు యువత అధ్యక్షుడుగా మౌళి వర్మను నియమించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ అధ్యక్షుడుగా ఏకగ్రీవంగా ఎన్నుకొన్నందుకు పార్టీ కుటుంబ సభ్యులు అందరికి కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ కోసం కార్యకర్తలంతా సైనికుల్లా పనిచేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తల్లిపాలే బిడ్డకు ఆరోగ్యకరం : ఐసిడిఎస్ సూపర్వైజర్ శ్రీదేవి

విశాలాంధ్ర-మెరకముడిదాం : తల్లి పాలు బిడ్డ హక్కు అని స్త్రీ శిశు సంక్షేమ శాఖ పర్యవేక్షకురాలు శ్రీదేవి అన్నారు. శుక్రవారం బైరిపురం, మండలంలో ఉన్న అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో ప్రపంచ తల్లిపాలు వారోత్సవాలు జరిగాయి. ఈ సందర్భంగా బైరిపురం అంగన్వాడీ కేంద్రంలో పర్యవేక్షకురాలు శ్రీదేవి మాట్లాడుతూ తల్లి పాలు బిడ్డకి అమృతం వంటివని బిడ్డ పుట్టిన గంట లోపే తల్లి పాలు బిడ్డకుఇవ్వాలన్నారు. బిడ్డకు ఆరు నెలల వరకు తల్లి పాలు ఇవ్వడమే శ్రేయస్కరం అన్నారు. బిడ్డకు పాలివ్వడం తల్లి ఆరోగ్యానికి మంచిదన్నారు.తల్లిపాలు తొలి టీకా కాబట్టి కుటుంబ సభ్యులు బిడ్డకు పాలివ్వడం లో తల్లిని ప్రోత్సహించాలన్నారు. అనంతరం తల్లిపాల ఆవశ్యకతను తెలియచేస్తూ అంగన్వాడీ కార్యకర్తలు, ఏ ఎన్ ఎం రామలక్ష్మి, ఆశ, లబ్దిదారులు కలిసి ర్యాలీ నిర్వహించారు.

సెప్టెంబర్ 10 నుంచి 14 వరకు సిమ్స్ చర్చి 150 వసంతాల వేడుకలు

- విజయనగరం క్రైస్తవ మహాసభలు - సంఘ మిత్ర ఆర్.ఎస్. జాన్ వెల్లడి

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : సిమ్స్ మెమోరియల్ బాప్టిస్టు చర్చి 150 వసంతాల సెక్వి సెంటీనియల్ ఉత్సవాలు సెప్టెంబర్ 10 నుంచి 14వ తేదీ వరకు నిర్వహిస్తు న్నట్టు సంఘ మిత్ర ఆర్.ఎస్.జాన్ తెలిపారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 1875 లో సిమ్స్ మెమోరియల్ బాప్టిస్టు చర్చి విజయనగరంలో ప్రారంభించబడి 150 వసంతాల వేడుకలు జరుపుకోవడం ఆనందకరంగా ఉందన్నారు. ఈ వేడుకల్లో ముఖ్య ప్రసంగికులుగా హెూషన్నా మినిస్ట్రీ స్ రాజమండ్రి బ్రదర్ జాన్ వెస్లీ, రెవ: రాజశేఖర్ మదన పల్లి, రెవ: వేదనాయకం పలమనేరు, బ్రదర్ వద్దే నవీన్ పగడాల ప్రవీణ్ బృందం హైదరాబాద్, ప్రొఫెసర్ హేమలత ప్రభు తిరుపతి,బ్రదర్ బెన్నీ ప్రసాద్ బెంగళూరు, ఆచార్య ఎండ్ల కూరి ప్రభాకర్ పాస్టర్ సిమ్స్ చర్చి పాల్గొంటారని తెలిపారు. అలాగే సౌత్ ఇండియా యూత్ కన్వెన్షన్ నిర్వహించి బైబిల్ క్విజ్, సింగింగ్ పోటీలు ఉంటాయని మొదటి బహుమతి 10 వేలు, ద్వితీయ బహుమతి 5 వేలు, తృతీయ బహుమతి 3 వేలు అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ వేడుకలకు రాజకీయ నాయకులు, అధికారులు ఇతర ప్రముఖులంతా హాజరావుతారన్నారు. ఇదిలా ఉండగా ఈ వేడుకల ఏర్పాట్లపై జిల్లా క్రిస్టియన్ ఫెడరేషన్ సభ్యులతో సమీక్ష చేశారు. ఈ కార్యక్రమంలో రెవ: బి ఎం రాజు, ఎండ్లూరి ప్రభాకర్, పట్టా, శామ్యూల్ , పలువురు పాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.

చోరీ కేసును చేధించిన పోలీసులు

- ముగ్గురు నిందితులు- వారిలో ప్రధాన ముద్దాయి డ్రాయింగ్ టీచర్
- 18 తులాలు చోరీ కాగా 16 తులాలు రికవరీ డిఎస్పీ వెల్లడి

విశాలాంధ్ర-వంగర/రాజాం : వంగర మండలం బాగెంపేట గ్రామంలో ఇటీవల జరిగిన చోరీ కేసులో నిందితులను అరెస్ట్ చేసి, చోరీ సొత్తు రికవరీ చేసినట్టు చీపురుపల్లి డిఎస్పీ రాఘవులు తెలిపారు. డీకేరాజుపురం కు చెందిన దుర్గారావు సాయంతో గ్రామానికి చెందిన రెడ్డి గోపాలకృష్ణమ నాయుడు, ఎరకారాయపురంకు చెందిన బాలరాజు, చోరీ పాల్పడ్డారని వెల్లడించారు. బాగెంపేట గ్రామానికి చెందిన పసుమర్తి శంకర్రావు ఇంట్లో జూలై నెల 24 న చోరీ జరిగింది. ఆయన 19 న హైదరాబాద్ వెళ్లారు. వారం రోజులపాటు ఇంటికి తాళం వేసి ఉండడంతో గోపాలకృష్ణమ నాయుడు తన మిత్రులతో కలిసి చోరీకి పాల్పడ్డాడు. నాలుగు బంగారు గాజులు, నెక్లెస్, బ్రాస్లెట్, హారము, నల్లపూసల చెయిను, రెండు చెవి దిద్దులు, ఉంగరంతోపాటు నాలుగు ఇత్తడి పళ్లాలు దొంగతనం చేసారు. వీటిలో కొన్నింటిని వారు పంపకాలు చేసుకోగా, మిగిలినవి అమ్మకానికి తీసుకెళ్లారు. ఆ ప్రయత్నంలో పోలీసుల నిఘా లో ముగ్గురూ పట్టుబడ్డారు. ప్రధాన ముద్దాయి గోపాలకృష్ణ నాయుడు స్కూల్ లో డ్రాయింగ్ టీచర్. కటింగ్ ప్లేయర్, స్క్రూ డ్రైవర్లతో ఇంటి తాళం పగలగొట్టి నేరానికి పాల్పడ్డారని డిఎస్పి వివరించారు. చోరీలో 18 తులాలు అపహరణకు గురవ్వగా 16 తులాలు రికవరీ జరిగిందని వెల్లడించారు. ఆయనతోపాటు సిఐ అసోక్ కుమార్, వంగర ఎస్ఐ శంకర్ ఉన్నారు.

కనుమరుగయిన చారిత్ర క కట్టడం సింహాచలం మేడ పునరుద్ధరించాలి

- పట్టణ పౌర సంక్షేమ సంఘం - జిల్లా కార్యదర్శి రెడ్డి శంకరరావు డిమాండ్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : విజయనగరం చారిత్రక వారసత్వ సంపద రోజు రోజు కీ కను మరుగవు తుంది. ఎంతో చరిత్ర కలిగిన సింహా చలం మేడను కూల్చేశారు.పాత మహారాజ ఆసుపత్రి వద్ద ఉన్న రైతు బజారు అశోక్ గజ పతి రాజు చీకటి జీఓ. 124 ద్వారా కబ్జా చేశారు. బొంకులదిబ్బ ఇప్పటికే అద్దెలు కీ ఇచ్చేస్తున్నారు. మహారాజా కళాశాల ని, సంగీతకళాశాల ను రక్షించుకోవాలని, సింహా చలం మేడ పునర్నిర్మించి చారిత్రక వారసత్వాన్ని రక్షించు కునేందుకు ప్రజలు ముందుకు రావాలని పట్టణ పౌరసంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి రెడ్డి శంకర రావు పిలుపు నిచ్చారు. దేవస్థానం ఆస్థి అయిన సింహా చలం మేడను ఎటువంటి నిర్ణయం ప్రజలకు చెప్ప కుండా కూల్చేసి ఏమి చేస్తారో ప్రజలకి చెప్పాలని డిమాండ్ చేసారు. శుక్రవారం సింహా చలం మేడ వద్ద రాస్తారా కో చేపట్టి నిరసన తెలియ జేశారు. ఈ కార్యక్రమం నుద్దేశించి ఉత్తరాంధ్రఅభివృద్ధి వేదిక జిల్లా కన్వీనర్ ఎం శ్రీనివాస మాట్లాడు తూ రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసం చారిత్రక సంపద అమ్ముకోవడం చాలా దౌర్భాగ్యం అని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి చారిత్రక కట్టడాలు రక్షంచాలని కోరారు. ఈ కార్యక్రమం లో సీఐటీయూ నగర కార్యదర్శి బి. రమణ, కేవీపీస్ జిల్లా కార్యధర్శి ఆర్. ఆనంద్, డివైఎఫ్ఐ నాయకులు హరీష్, సతీష్, తదితరులు పాల్గున్నారు.

చంద్రబాబు మోసాలను ప్రజలకు వివరించండి

మాజీ డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : చంద్రబాబు ప్రజలకు చేసిన మోసాలను వివరించాలని మాజీ డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. శుక్రవారం బాబు షూరిటీ - మోసం గ్యారంటీ కార్యక్రమాన్ని కొండ కరకంగ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సూపర్ సిక్స్ పథకాలతో సహా ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఇంకా అమలులోకి ఎందుకు రాలేదని కూటమి ప్రభుత్వ నాయకులను ప్రశ్నించే హక్కు ప్రజలకు ఉందని సూచించారు. మడమ తిప్పని మాట తప్పని నాయకుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని.. మోసపూరిత వాగ్దానాలు చేసేవాడు చంద్రబాబు అని అన్నారు. గడపగడపకు వెళ్లి చంద్రబాబు మోసపూరిత పాలనను వివరించారు. ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడం వల్ల లబ్ధిదారులు ఏడాది కాలంలో ఎంత నష్టపోయారన్న విషయాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు మామిడి అప్పలనాయుడు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు కేల్ల త్రినాథ్, రిటైర్డ్ ఎంప్లాయిస్, పెన్షనర్స్ జిల్లా వైయస్సార్సీపి అధ్యక్షులు మన్మధ కుమార్, వైఎస్ఆర్సిపి జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ కొండకరకం సర్పంచ్, కిలారి రాంబాబు, గుంకలం సర్పంచ్ కునుకు నాగరాజు, వైయస్సార్సీపి మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ఖరీఫ్ పంటలలో మేలైన యాజమాన్య పద్ధతులపై శిక్షణ

విశాలాంధ్ర-డెంకాద : ప్రభుత్వ ఆదేశాలు మేరకు ఖరీఫ్ పంటలలో చేపట్టివలిసిన మేలైన యాజమాన్య పద్ధతులపై సింగవరం, పినతాడివాడ రైతు సేవా కేంద్రాల పరిధిలో గల రైతులకు శిక్షిణా కార్యక్రమం ఖరీఫ్ -పీఎం ఆర్కే ఈ వై-2025 పథకం శుక్రవారం నిర్వహించారు ఈ కార్యక్రమానికి బి. భారతి, కో ఆర్డినేటర్,జిల్లా వనరుల కేంద్రం వారు రైతులకు నారుమడి యాజమాన్యం, వరి పంటలో సమగ్ర సస్యరక్షణ గురించి వివరించారు.నారుమడి యాజమాన్యంలో భాగంగా, కార్బో3జీ గుళికలు (1.6 కెజి 5 సెంట్లు నారుమడికి) నారు తీసే వారం రోజులు ముందుగా వేసుకోవాలని సూచించారు. కె.లక్ష్మణ రావు, ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ మాట్లాడుతూ ఎదవరిలో కలుపు నివారణ, సమగ్ర పంటల సాగుకు సస్యరక్షణ, నానో యూరియా మరియు నానో డిఏపి అవశ్యకత గురించి వివరించారు. కే గోవిందమ్మ జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారిని వారు మాట్లాడుతూ రైతుల తప్పనిసరిగా 24 గంటల ముందు సుడోమొనాస్ 8 గ్రామ్ లేక కార్బన్డిజం 1 గ్రామ్ కేజీ విత్తనానికి కలిపి విత్తన శుద్ధి విధిగా చేసుకోవాలని సూచించారు. దీనివల్ల పంటకు 20 నుంచి 25 రోజులు వరకు తెగులు ఆశించకుండా ఉంటుంది. టీ. సంగీత, మండల వ్యవసాయ అధికారి వారు మాట్లాడుతూ పంటలబీమా కింద వరి పంట ఎకరానికి రూ.200/- ఆగస్టు-15-2025లోపు సీఎస్సీ ద్వారా పే చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమం పిన తాడివాడ గ్రామ సర్పంచ్, సింగవరం వైస్ సర్పంచ్, వ్యవసాయ విస్తరణ అధికారి బి రామకోటి, గ్రామ వ్యవసాయ సహాయకులు రాంబాబు , జయలక్ష్మి,గ్రామ రైతులు పెద్దలు పాల్గొన్నారు.

విద్యారంగానికి నష్టం కలిగించే ప్రభుత్వాల విధానాలు నశించాలి : యుటిఎఫ్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో ఎస్ టిఎఫ్ఐ 9వ జాతీయ మహాసభలు కోల్కతాలో జరుగుతున్న కారణంగా యుటిఎఫ్ సీనియర్ నాయకులు డి.రాము పతాకావిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్ఈపి అమలు కారణంగా ప్రభుత్వ విద్యా వ్యవస్థ కుదించకపోతుందని విచ్చలవిడిగా ప్రైవేటు విద్యాసంస్థలు పెరగడానికి కారణం అవుతుందన్నారు. దీని మూలంగా పేద ,బడుగు, బలహీన వర్గాల పిల్లలకు నాణ్యమైన విద్య అందే అవకాశం లేదన్నారు. కావున అందరికీ సమానమైన విద్య అందించాలని డిమాండ్ చేశారు. యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు కే శ్రీనివాసరావు, జేఏ వీఆర్కే ఈశ్వరరావు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలు మూలంగా దేశంలో, రాష్ట్రంలో ఏకోపాధ్యాయ పాఠశాలలు విపరీతంగా పెరిగాయని, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేలా ప్రభుత్వ ప్రాధాన్యతలో లేకుండా బోధనేతర కార్యక్రమాలపైనే దృష్టి సారించడం మూలంగా సరైన విద్య విద్యార్థులకు అందించే అవకాశం లేదన్నారు. క్లస్టర్ పాఠశాలలను ప్రతిపాదించడం మూలంగా మిగతా పాఠశాలలపై ప్రభుత్వాలు దృష్టి కేంద్రీకరించడం లేదని ప్రపంచ బ్యాంకు విధానాలు విడనాడి విద్యార్థులకు, సమాజానికి ఉపయోగపడే విద్యా విధానాలు రూపొందించడం కోసం ఎస్ టి ఎఫ్ ఐ ఆధ్వర్యంలో ఆగస్టు 8,9,10 తేదీల్లో చర్చించి తగిన కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు సిహెచ్ తిరుపతి నాయుడు, ఎం సత్యనారాయణ, జిల్లా ఎకడమిక్ కమిటీ కన్వీనర్ జి గంగాధర్ రావు, పట్టణ ప్రధాన కార్యదర్శి పి శ్రీనివాసరావులు హాజరయ్యారు.

వ్యాయమ ఉపాధ్యాయునికి సత్కారం

విశాలాంధ్ర-భోగాపురం : క్రీడా రంగంలో రావాడ పాఠశాల విద్యార్థులు బంగారు పతకాలు సాధించారు. మండలంలో రావాడ ఉన్నత పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు ఎం.సూర్యనారాయణను రావాడ సర్పంచ్ గ్రామ పెద్దలు అభినందించారు. పల్నాడు జిల్లా నరసరావుపేట కోడెల శివప్రసాద్ క్రీడా ప్రాంగణంలో ఆంధ్రప్రదేశ్ మోడరన్ పెంటాథిలిన్, 9వ లేజర్ రన్ స్టేట్ చాంపియన్షిప్ 2025 విభాగంలో నాలుగు స్వర్ణ పథకాలు ఒక రజిత పథకం మొత్తం ఐదు పతకాలు రావాడ పాఠశాలకు చెందిన విద్యార్థులు సాధించారు. అలాగే విజయవాడ బ్లూమిక్ డాల్ ఇంటర్నేషనల్ పాఠశాలలో జరిగిన మోడరన్ పెంటాథిలిన్ లో భాగంగా ట్రియాటిలిన్, ట్రెక్టటిలిన్ విభాగంలో మొత్తం ఐదు బంగారు పతకాలు పాఠశాల విద్యార్థులు కైవసం చేసుకున్నారు. విద్యార్థులలో ప్రతిభను గుర్తించి వారికీ శిక్షణ ఇచ్చి పతకాలు సాధించడంలో పాఠశాల వ్యాయమ ఉపాధ్యాయులు సూర్యనారాయణ కృషిని గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎంఎస్. సూర్యనారాయణ, పాఠశాల సిబ్బంది పాల్గొని అభినందించారు.

మండలానికి 160 స్పౌజ్ పించన్లు మంజూరు

మండల టీడీపీ అధ్యక్షుడు పోలిపర్తి స్వామినాయుడు

విశాలాంధ్ర-జామి: రాష్ట్రంలో అర్హులైన వారికి పించన్లును మంజూరు చేసి పేదల పట్ల తన చిత్తశుద్దిని కూటమి ప్రభుత్వం నిరూపించుకుందని మండల టీడీపీ అధ్యక్షుడు పోలిపర్తి స్వామినాయుడు అన్నారు. ఇచ్చిన హామీ మేరకు స్పౌజ్ కోటా కింద వచ్చిన పించన్లును శుక్రవారం ఆయన మొకాసా కొత్తవలసలో లబ్ధిదారులకు అందజేసారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో స్పౌజ్కోటాలో మొత్తం160 పించన్లు మంజూరయ్యాయని తెలిపారు. ఇంకా అర్హులు ఉంటే తప్పకుండా వారికి న్యాయం చేస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో స్థానిక నేతలు పాల్గొన్నారు. మండల కేంద్రమైన జామిలో టీడీపీ నేతలు లబ్ధిదారులకు కొత్త పించన్లను అందజేసారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న సంక్షేమాన్ని వివరించారు.

జన విజ్ఞాన వేదిక మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-రాజాం : జెవివి రాష్ట్ర మహాసభలు ఈనెల 13, 14 తేదీల్లో జిల్లా కేంద్రం విజయనగరం లో జరుగు సందర్భంగా పోస్టర్ ఆవిష్కరణ జరిగింది.ఈ కార్యక్రమంలో రాజాం డివిజన్ అధ్యక్షులు గొర్లె రమేష్ మాట్లాడుతూ 30 సంవత్సరాల తర్వాత మళ్లీ మన విజయనగరంలో జన విజ్ఞాన వేదిక రాష్ట్ర మహాసభలు జరుపుకుంటున్న సందర్భంగా రాజాం డివిజన్లో ఉండే పెద్దలు, ఉద్యోగులు, స్వచ్ఛంద సంస్థలు, ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున పాల్గొని హార్దిక మరియు ఆర్థిక సహకారం అందించి జయప్రదం చేయాలని తెలి పారు.ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవాధ్యక్షులు జరజాన నీలయ్య, ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు మజ్జి మదన్, యుటిఎఫ్ రాష్ట్ర కోశాధికారి రెడ్డి మోహన్రావు, పర్యావరణ పరిరక్షణ సమితి కన్వీనర్ ఆర్ వి జె నాయుడు, జెవివి నాయకులు అర్నిపల్లి వెంకట నాయుడు, రెడ్ క్రాస్ ప్రతినిధి పెంకి చైతన్య, కిరణ్ కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

వీఆర్ఏ గొల్లపల్లి ఆదినారాయణ అనారోగ్యంతో మృతి

విశాలాంధ్ర-బొబ్బిలి : పట్టణం గొల్లపల్లి రెవెన్యూ వీఆర్ఏ గొల్లపల్లి ఆదినారాయణ,అనారోగ్యంతో మృతి చెందారు.మృతి పై తహశీల్దార్ ఎం శ్రీను,ఉప తహశీల్దార్ సుబ్బారావు, ఆర్ఐ కొల్లి రామ్ కుమార్లు సంతాపం వ్యక్తం చేశారు. అంత్యక్రియలు కోసం మృతుడు ఆదినారాయణ కుటుంబ సభ్యులకు తహశీల్దార్ ఎం శ్రీను, ఆర్థిక సహాయం అందించారు.

సందడిగా రెండవ శ్రావణ శుక్రవారం

విశాలాంధ్ర-రాజాం : స్థానిక శ్రీ నవదుర్గ అమ్మవారు, శ్రీ జ్ఞాన సరస్వతిదేవి, అమ్మవార్ల దేవాలయంలో శ్రావణమాస వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. శ్రావణమాసంలో పవిత్రమైన రోజుగా పరిగణించే రెండవ శ్రావణ శుక్రవారం కావడంతో ఉదయం నుంచే భక్తులు పెద్దఎత్తున ఆలయాలకు చేరుకుని అమ్మ వారులను దర్శించుకున్నారు. ఈవో వి.శ్యామలరావు, ధర్మకర్త నర్సింగరావు ల సూచన మేరకు సిబ్బంది భక్తులకు ఇబ్బంది. కలగకుండా ఏర్పాట్లు చేసారు. అర్చకులు రామాయణం శ్రీనివాస శర్మ, రంప రామచంద్రశర్మ ల ఆధ్వర్యంలో పూజలు జరిగాయి.భక్తులు పెద్దఎత్తున తరలి వచ్చారు. సిఐ కె.అశోక్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పించన్లు పంపిణీ

విశాలాంధ్ర-మెరకముడిదాం : మెరకముడిదాం మండలం నరసయ్యపేట పంచాయతీలో శుక్రవారం నాడు ఎన్టీఆర్ భరోసా పథకం కింద సామాజిక భద్రత పింఛన్లను లబ్దిదారులకు మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు,బైరీపురం ఏఎంసీ చైర్మన్ తాడ్డి చంద్రశేఖర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులను ఉద్దేశించి చంద్రశేఖర్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు మేరకు కూటమి ప్రభుత్వం అమలు చేస్తుందని ఆయన అన్నారు. పేదలు అభివృద్ధి, సంక్షేమం కోసం ఓటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. అందులో భాగంగానే పింఛను తీసుకొని భర్త చనిపోయిన తర్వాత భార్యకు పింఛను అందజేయటం జరుగుతుందన్నారు. గత ఏడాది నవంబర్ 1 నుండి పింఛన్లును పంపిణీ చేయటం జరుగుతుందన్నారు. 2023 డిశంబర్ 1 నుండి అక్టోబర్ 31 2024 మధ్య కాలంలో స్వవుజ్ పింఛన్లుకు అర్హులైన వారికి ఒక్కో వితంతువుకు 4 నాలుగు వేలు చొప్పున పంపిణీ చేయటం జరుగుతుందన్నారు. ఇక నుండి ప్రతీ నెల ఒకటవ తేదీ నాటికి ఇంటి వద్దకే వచ్చి పింఛన్లు అందించట జరుగుతుందన్నారు.అలాగే కూటమి ప్రభుత్వం ఉచితంగా గ్యాస్ సిలండర్లును పంపిణీ చేయటం జరుగుతుందన్నారు. ఆగస్టు 15 నుండి మహిళలు కోసం ఉచిత బస్సు సౌకర్యం ప్రభుత్వం కల్పించటం జరుగుతుందన్నారు. ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలును లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. అలాగే బైరీపురంలో నూతన%శీ%గా మంజూరు అయిన పింఛన్లును మాజీ సర్పంచ్ కెంగువ ధనుంజయ లబ్దిదారులుకు ఇంటింటికి వెళ్లి పంపిణీ చేశారు. అలాగే ఎం రావివలసలో మంజూరు అయిన నూతన పింఛన్లును మండల తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు పిన్నింటి సన్యాసినాయుడు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తాడ్డి శ్రీధర్, కెంగువ నరసింహ మూర్తి, నరసయ్యపేట సర్పంచ్ పి అప్పలనారాయణ, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

శృంగవరపుకోట రూరల్ : ఎస్ కోట మండల పరిధిలో 170 కొత్త పెన్షన్లు పంపిణీ నిర్వహించినట్లు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు జిఎస్ నాయుడు వెల్లడించారు. ఈ సందర్భంగా నూతన పెన్షన్లు తీసుకున్న పలువురు జిఎస్ నాయుడు వారి చేతుల మీదగా నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో పెన్షన్ దారులు మాట్లాడుతూ కుటమీ ప్రభుత్వం మాకు సాయం చేసిందన్నారు.

తెర్లాం : తెర్లాం గ్రామంలో సర్పంచ్ బోనెల రూప , ఎంపీటీసీ జి. ఆనంద్ మరియు స్పెషల్ ఆఫీసర్ ఆర్ డబ్ల్యూఎస్ జే ఈ సంతోష్, ఈఓ రవికుమార్, సచి వాలయం స్టాఫ్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ భరోసా పథకం కింద కొత్త పెన్షన్స్ పంపిణీ చేశారు. దీనితో పాటు మండలం లో 33 గ్రామ పంచాయతీలలో సచివాలయం సిబ్బంది ఆ గ్రామాల్లో టి డి పి సర్పంచ్ లు, నాయకుల చేతుల మీదగా పెన్షన్ పంపిణీ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు.

కాథలిక్ నన్స్ (సన్యాసిని)ల అక్రమ అరెస్టును ఖండిద్దాం

- తక్షణమే కాథలిక్ నన్స్ (సన్యాసిని) లను విడుదల చేయాలి
- దళిత క్రైస్తవ ప్రజాసంఘాలు డిమాండ్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : నేషనల్ దళిత క్రిస్టియన్ వాచ్ , (ఎన్ డి సి డబ్ల్యూ) కమిటీ మరియు దళిత క్రైస్తవ ప్రజాసంఘాల నాయకులు స్థానిక డి.బి.ఎస్.యు కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా దళిత బహుజన శ్రామిక యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి చిట్టిబాబు, నేషనల్ దళిత క్రిస్టియన్ వాచ్ కన్వీనర్ జాన్ కెనడి మాట్లాడుతూ చత్తీస్గఢ్లోని దుర్గ్ రైల్వే స్టేషన్లో జూలై 25న ఇద్దరు కాథలిక్ నన్స్,(సన్యాసిను)ల అక్రమ అరెస్ట్ లను నేషనల్ క్యాంపెయిన్ ఆన్ దళిత హ్యూమన్ రైట్స్, ఏపీ చాప్టర్ కమిటీ & దళిత బహుజన శ్రామిక యూనియన్ రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. దేశంలో మత అసహనానికి, చట్టాల దుర్వినియోగానికి ఈ ఘటన నిదర్శనం అన్నారు. ఈ ఇద్దరు సన్యాసినులు తో పాటు శిక్షణ నిమిత్తం ముగ్గురు వయోజనులైన మహిళలతో పాటు ప్రయాణిస్తున్నారని. వారి తల్లిదండ్రుల సంపూర్ణ అనుమతితో వారు శిక్షణకు వెళుతున్నారన్నారు. వయస్సు రీత్యా వయోజనులు అయినప్పటికీ, ఈ ఐదుగురు మహిళలను అరెస్ట్ చేసి వేధించారని, ఇది కొన్ని మతోన్మాద గుంపుల ప్రేరణతో జరిగిన చర్యగా పేర్కొన్నారు. పోలీసులు నిష్పాక్షికంగా వ్యవహరించాల్సిన స్థానంలో, వారిని వారి కుమార్తెలను కలవనివ్వకుండా అడ్డుకుని, అనంతరం అసలు ప్రాథమిక ఎఫ్ఐఆర్లో లేనిది అయిన చత్తీస్గఢ్ మత స్వేచ్ఛ చట్టంలోని సెక్షన్ 4 ను ప్ర యో గిం చా ర ని ఆరోపించారు. ఇది చట్టాన్ని అక్కడి రాష్ట్ర ప్రభుత్వమే దుర్వినియోగం చేస్తుందన్న తీవ్రమైన సందేహాలను పెంచుతోందన్నారు. ఈ సమగ్రమైన దర్యాప్తు జరిపి ఘటనకు సంబంధించి బాధ్యులైన వారిని శిక్షించాలని, అక్రమంగా అరెస్ట్ చేసిన సన్యాసినులు, ముగ్గురు మహిళలను వెంటనే విడుదల చేయాలని ప్రధానమంత్రి, చత్తీస్గఢ్ ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. దేశంలో పెరుగుతున్న క్రైస్తవ, ముస్లిం, మైనారిటీలపై దాడులు జరగకుండా ప్రభుత్వము చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో దళిత బహుజన శ్రామిక యూనియన్ చీపురుపల్లి నియోజకవర్గ కన్వీనర్ పోతురాజు, దళిత క్రిస్టియన్ రైట్స్ ఫోరమ్ ప్రతినిధులు టి చిన్నారావు,ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు వై పోలయ్య తదితరులు పాల్గొన్నారు.

సీటీయూలో నూతనంగా చేరిన పీజీ విద్యార్థులకు ఇండక్షన్ ప్రోగ్రాం

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ లో నూతనంగా చేరిన పీజీ విద్యార్థులకు స్వాగతంగా ఇండక్షన్ ప్రోగ్రామ్ శుక్రవారం ఘనంగా నిర్వహించబడింది.ఈ సందర్భంగా ఇన్ఛార్జ్ వైస్ చాన్సలర్ ప్రొ. టి. శ్రీనివాసన్, విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ, సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ దార్శనిక లక్ష్యాలు, మిషన్, గోల్లను సమగ్రంగా వివరణ చేశారు. విద్యార్థుల చేతుల్లోనే దేశ భవిష్యత్తు ఉండడంతో, వారు కేవలం ఒక డిగ్రీ సాధనకే కాకుండా, సమాజానికి ఉపయోగపడే సమగ్ర వ్యక్తిత్వాన్ని అభివృద్ధి చేసుకోవాలని పిలుపునిచ్చారు. వికసిట్ భారత్ 2024 యొక్క లక్ష్యాలను అంది పుచ్చుకోవాలని విశ్వవిద్యాలయం అందించే అవకాశాలను పూర్తి స్థాయిలో వినియోగించుకుంటూ, విద్యార్థులు తమ వృత్తి అభివృద్ధికి కట్టుబడి ఉండాలని సూచించారు. వ్యక్తిగత విజయంతోపాటు జాతీయ అభివృద్ధిలో భాగస్వాములై, సమాజం పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించే తరం కావాలని, విద్యార్థుల ఆత్మవిశ్వాసం, శ్రమ, మరియు నైతిక విలువలే వారిని విజేతలుగా మారుస్తాయని ఆయన అన్నారు. ప్రొఫెసర్ జితేంద్ర మోహన్ మిశ్రా, ఇన్ఛార్జ్ రిజిస్ట్రార్, యూనివర్సిటీలో అందుబాటులో ఉన్న వసతులు, సదుపాయాలు, అలాగే విశ్వవిద్యాలయ పరిపాలన నిర్మాణం మరియు కీలకాధికారుల విధులు గురించి వివరించారు. ప్రొఫెసర్ శరచ్చంద్ర బాబు, డీన్, స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ మేనేజ్మెంట్, జాతీయ విద్యా విధానం 2020 ఆధారిత పాఠ్య ప్రణాళిక, పరీక్షా విధానాలు గురించి స్పష్టమైన అవగాహన కలిగించారు.విశ్వవిద్యాలయ గ్రంథాలయాధికారి డా.శంకర్రెడ్డి కొల్లే, విద్యార్థులకు గ్రంథాలయ వనరులు, డిజిటల్ సదుపాయాలు, పరిశోధన పట్ల ఉన్న సేవల గురించి వివరించారు. విద్యార్థులు వీటిని సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమాన్ని ట్రైబల్ స్టడీస్ విభాగా అధిపతి డా. అనిరుధ్ కుమార్, సమన్వయం చేయగా యూనివర్సిటీ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డా. ఎస్.వి.ఎస్. సూర్యనారాయణ వందన సమర్పణ తెలియజేస్తూ కార్యక్రమాన్ని ముగించారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ డీన్, విభాగాధిపతులు, ఫ్యాకల్టీ, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

పరామర్శలు పేరుతో జగన్ డ్రామాలు..

- ఉత్తరాంధ్రకు ఐదేళ్లు ఏమి చేశారు - టిడిపి నేత కిమిడి నాగార్జున

విశాలాంధ్ర-విజయనగరం ఫోర్ట్ : రాష్ట్ర ఆర్థిక పరిస్థితి చిన్న భిన్నంగా ఉన్నప్పటికీ పేదల సంక్షేమానికి కృషి చేస్తున్నది చంద్రబాబు అని విజయనగరం జిల్లా టిడిపి అధ్యక్షులు, డీసీసీబీ చైర్మన్ కిమిడి నాగార్జున కొనియాడారు. శుక్రవారం గాజులరేగలో ఇంటింటికి వెళ్లి నూతనంగా మంజూరు అయిన ఎన్టీఆర్ భరోసా ఫించన్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ భర్తలను కోల్పోయిన మహిళలుకు (స్పౌజ్) భాగస్వామ్య ఫించన్ ఇవ్వటం జరుగుతుందిని అన్నారు. మహిళలుకు ఎన్టీఆర్ భరోసా పథకం ఆసరాగా ఉంటుందిని తెలియజేశారు. జిల్లాలో నూతనంగా 4824 పింఛన్ లును మంజూరు చేయటం జరిగింది అన్నారు. విజయనగరంలో 459, నెల్లిమర్ల లో 722, చీపురుపల్లి 604, గజపతినగరం764, బొబ్బిలి లో 787, రాజాం లో 685, మెంటాడ మండలంలో 147 పింఛన్లు మంజూరు చేసినందుకు చంద్రబాబు ధన్యవాదములు తెలియజేశారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబుకు వస్తున్న ప్రజా మద్దతును జీర్ణించుకోలేక వైకాపా అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి పర్యటనలు పేరుతో డ్రామాలాడుతున్నారన్నారు. రాష్ట్రానికి పరిశ్రమలు తీసుకురాకుండా, అభివృద్ధి జరగకుండా అడ్డుకుంటూ, కుయుక్తులు పన్నుతున్నారన్నారు. ఐదేళ్లు రాష్ట్రంలో విధ్వంసం సృష్టించి, తాడేపల్లి ప్యాలెస్కే పరిమితమైన జగన్మోహన్రెడ్డి ఇప్పుడు పర్యటన చేస్తుంటే జనం నవ్వుకుంటున్నారన్నారు. ఉత్తరాంధ్రలో మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ ఉనికిని కాపాడుకోవడానికి కూటమి ప్రభుత్వంపై బురద జల్లుతున్నారన్నారు. గత ఐదేళ్లలో ఉత్తరాంధ్రకు వైసిపి ప్రభుత్వం, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ చేసిన అభివృద్ధి ఏమిటి అని ప్రశ్నించారు. ఉత్తరాంధ్రను అభివృద్ధి చేస్తుంటే, విశాఖపట్నంకి ఐటీ కంపెనీలను తీసుకొస్తుంటే ఓర్వలేక బొత్స లేనిపోని ప్రకటన చేయడం దారుణం అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు ప్రసాదుల ప్రసాద్, అల్తి బంగారు బాబు, పత్తిగిల్లి సూర్య కుమారి,పత్తిగిల్లి సురేష్, నడిపల్లి రవి కుమార్, గడి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సత్కారం

విశాలాంధ్ర-భోగాపురం : కొంగవాని పాలెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఎనిమిది సంవత్సరాలు సుదీర్ఘకాలం పనిచేసి ఇటీవల ఉపాధ్యాయ బదిలీలలో వేరే పాఠశాలలకు బదిలీ అయిన ఉపాధ్యాయులు ఆళ్ల వెంకటేష్, పబ్బిరెండి శివప్రసాద్, గుడ్ల మిన్నారావు లను పాఠశాల యాజమాన్య కమిటీ, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, గ్రామస్తులు, విద్యార్థులు ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు. పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ కరగాని ఉమ మాట్లాడుతూ గత ఎనిమిది సంవత్సరాల కాలంలో పాఠశాల అభివృద్ధికి విద్యార్థుల ఉన్నతికి ఉపాధ్యాయులు విశేష కృషి చేశారని కొనియాడారు. బదిలీ పొందిన ఉపాధ్యాయులు పాఠశాలలో అనేక కార్యక్రమాలు నిర్వహించి, విద్యార్థుల క్రమశిక్షణకు బాటలు వేసిన విధానాన్ని కొనసాగిస్తామని పాఠశాల ప్రధానోపాధ్యాయులు పల్ల సూరిబాబు పేర్కొన్నారు. మా బిడ్డలకు మంచి నడవడిక ను నేర్పి, వారి అభివృద్ధికి కృషిచేసిన ఉపాధ్యాయులు బదిలీపై వెళ్లడం మాకు చాలా బాధగా ఉందని వారు మా పాఠశాల అభివృద్ధికి చేసిన కృషిని ఎన్నటికీ మరువలేమని తల్లిదండ్రులు అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని వరదా జ్యోతి, బమ్మిడిపేట పాఠశాల ప్రధానోపాధ్యాయులు కర్రి రామచంద్ర రావు, పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారానికి చర్యలు: జిల్లా ఎస్పీ వకుల్ జిందల్

విశాలాంధ్ర - విజయనగరం టౌన్: జిల్లా పోలీసు శాఖలో వివిధ హోదాల్లో పని చేస్తున్న పోలీసు అధికారులు, సిబ్బంది సమస్యల పరిష్కారానికి జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీసు వెల్ఫేర్ డే నిర్వహించి, సిబ్బంది నుండి విజ్ఞాపనలు స్వీకరించి, పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, పోలీసు సంక్షేమానికి ప్రాధాన్యత కల్పిస్తానన్నారు. ఎస్పీ సిబ్బందిని తన చాంబరులోకి పిలిచి, వారి వ్యక్తిగత, వృత్తిపరమైన, శాఖాపరమైన సమస్యలను తెలుసుకొని, వారి నుండి విజ్ఞాపనలు స్వీకరించారు. పోలీసు సిబ్బంది తెలిపిన వ్యక్తిగత, శాఖాపరమైన సమస్యలను జిల్లా ఎస్పీ స్వయంగా పరిశీలించి, పరిష్కరించేందుకు త్వరితగతిన చర్యలు చేపడతానని తెలిపారు.

అనుమతి లేని లేఔట్‌లో స్థలాలు కొనుగోలు చేసి మోసపోవద్దు

- తహశీల్దార్ ఎం.శ్రీను

విశాలాంధ్ర - బొబ్బిలి: భూములు, లేఔట్‌లో ఇంటి స్థలాలు కొనుగోలు చేసే వ్యక్తులు ప్రభుత్వ అనుమతి ఉన్న లేఔట్‌లో మాత్రమే స్థలాలు కొనుగోలు చేయాలని అనుమతి లేని లేఔట్‌లో స్థలాలు కొనుగోలు చేసి మోసపోవద్దని కొనుగోలు చేసే సమయంలో రెవెన్యూ రికార్డులు పరిశీలన చేయాలని, తహశీల్దార్ ఎం.శ్రీను సూచిం చారు. పట్టణ పరిధి రామన్న దొర వలస వద్ద నాలుగు లేఔట్‌లో వేసిన ప్లాట్లు ఎనిమిది ఎకరాలు ప్రభుత్వ భూమి ఉందని ప్రభుత్వ భూములు కొంతమంది వ్యక్తులు ప్లాట్లుగా విభజించి అమ్మకాలు చేశారని ఆ ప్లాట్లు కొనుగోలు చేయడం అమ్మకాలు చేయడం చట్టరీత్యా నేరమన్నారు. ఎనిమిది ఎకరాల భూమిని స్వాధీనం చేసుకుంటామని తెలిపారు. మరో 52 ఎకరాల్లో వేసిన లేఔట్‌లో సుమారు 800 మంది వరకు ప్లాట్లు కొనుగోలు చేశారని ఆ భూములు గిరిజనులవని లేఔట్ వేసిన స్థలాల్లో రామన్న దొరవలస గ్రామానికి చెందిన కొంతమంది గిరిజనులు ఆ భూములను సాగు చేసి దుక్కులు వేశారన్నారు. దీంతో ప్లాట్లు కొనుగోలు చేసిన కొనుగోలుదారులు ఇటీవల బొబ్బిలి పోలీసులకు ఫిర్యాదులు కూడా చేశారన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో తమకు న్యాయం చేయాలని ప్లాట్లు కొనుగోలు చేసిన వ్యక్తులు ఫిర్యాదులు చేశారు. దీంతో తహశీల్దార్ ఎం.శ్రీను విచారణ జరిపారు. పూర్తిస్థాయిలో దర్యాప్తు చేసి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. విచారణలో ఉప తహశీల్దార్ టివికెవీ సుబ్బారావు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ కొల్లి రామ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పార్టీ అధికారంలో ఉంది మేము ప్రతిపక్షంలో ఉన్నాం

విశాలాంధ్ర - భోగాపురం: టీడీపీ పార్టీ అధికారంలో ఉంది, పార్టీ కోసం అహర్నిశం కష్టపడ్డ మేము ప్రతిపక్షంలో ఉన్నట్టు ఉందని భోగాపురం మండల టీడీపీ కార్యకర్తలు అసహనం వ్యక్తం చేసారు. శుక్రవారం భోగాపురం టీడీపీ కార్యాలయంలో మండల అధ్యక్ష ఎన్నిక నిర్వహణ కోసం వచ్చిన నెల్లిమర్ల నియోజకవర్గ పరిశీలకుడు నజీర్ ముందు కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేసారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న మార్క్‌ఫెడ్ చైర్మన్ బంగారాజు మాట్లాడుతూ ఎటువంటి పదవులు ఆశించకుండా గత 10 సంవత్సరాలుగా నియోజకవరంలో టీడీపీ కార్యకర్తలంతా టీడీపీ విజయ కోసం కష్టపడ్డారని అన్నారు. పొత్తులో భాగంగా జనసేన ఎమ్మెల్యేను గెలిపించామన్నారు. కానీ క్షేత్ర స్థాయిలో టిడిపి కార్యకర్తలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. గతంలో పార్టీ కోసం కేసులు ఎదుర్కొన్నారని, కానీ ఇప్పుడు కనీస మర్యాద కూడా టిడిపి కార్యకర్తలకు లేదన్నారు. వారి గోడు మాకు చెప్పుకున్నా మేము కూడా ఏమి చేయలేని పరిస్థితి నెలకొందని అన్నారు. దీనిపై దృష్టి పెట్టి జనసేన ఎమ్మెల్యే అనుసరిస్తున్న ఒంటెద్దు పోకడలను అరికట్టాలని, ఈ విషయాన్ని పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకెళ్లి కార్యకర్తలకు న్యాయం చేయాలని పరిశీలకుడు నజీర్‌కు ఇక్కడ పరిస్థితులను బంగార్రాజు వివరించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో మండల అధ్యక్షుడు పదవి టీడీపీకి కేటాయించాలని కార్యకర్తలు నెల్లిమర్ల నియోజకవర్గ పరిశీలకుడు నజీర్‌ను డిమాండ్ చేశారు.

పేదల సామాజిక భద్రతే కూటమి ప్రభుత్వ లక్ష్యం

విశాలాంధ్ర - రేగిడి: గ్రామీణాభివృద్ధి టీడీపీతోనే సాధ్యమని మాజీ మంత్రి, టీడీపీ రాజాం నియోజకవర్గం ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్ అన్నారు. శుక్రవారం మండలంలోని మునకలవలస గ్రామంలో వయో వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను పంపిణీ చేశారు. ఎమ్మెల్యే కోండ్రు మాట్లాడుతూ రాష్ట్రంలో సామాజిక పెన్షన్లు ప్రారంభించి, విజయవంతంగా అమలు చేసిన ఘనత టీడీపీకే దక్కుతుందన్నారు. ఖరీఫ్‌కు ప్రతి ఎకరాకు మడ్డువలస, తోటపల్లి ప్రాజెక్టు నుండి సాగునీరు అందిస్తామన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు గురవాన నారాయణరావు, దుప్పలపూడి శ్రీనివాసరావు, దూబ ధర్మారావు, కిమిడి అశోక్ కుమార్, బాల మురళీ, మజ్జి శ్రీను, ధనుంజయ్, కడగల నాగరాజు, శాసపు జనార్దనరావు, రామినాయుడు, నాగభూషణ్, గోవింద్, చల్ల బుజంగరావు, బిల్లాన రమణ, ఉమ, ఎంపీడీఓ డి.నాగమణి, తహశీల్దార్ కృష్ణ లత, ఏవో శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

లక్కవరపుకోట: పేదల సామాజిక భద్రతే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే కోళ్ల లలత కుమారి అన్నారు. శుక్రవారం ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లు పంపిణీ పథకం క్రింద స్పౌజ్ పెన్షన్లను పంపిణీ చేశారు. మండలంలో 15 8 స్పౌజ్ పింఛన్ల మంజూరు అయ్యాయని తెలిపారు. మండలంలో రూ.8570 పింఛన్లు 3.59 కోట్ల రూపాయలు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గవర కార్పొరేషన్ డైరెక్టర్ మల్లా రామకృష్ణ, నీటి సంఘం అధ్యక్షులు పుట్టా సుధాకర్, జామి గణేష్, ఎంపీడీవో ఎస్.అప్పారావు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

భోగాపురం : ఎన్టీఆర్ భరోసాతో పేదలకు సామాజిక భద్రతా కలుగుతుందని నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం మాధవి అన్నారు.

మండల కేంద్రంలో పెద్ద హరిజన వీధి, తోటవీధిలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఒకటో తారీకు రాగానే క్రమం తప్పకుండా ఇంటింటికి పింఛన్ల పంపిణీ చేయిస్తూ కూటమి ప్రభుత్వం నాయకులూ చంద్రబాబు, పవన్ కళ్యాణ్ పేదల మనసుల్లో సుస్థిర స్థానం సంపాదిం చారని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గాయత్రి, వరుపుల సుధాకర్,పల్లంట్ల జగదీష్, మండల అధ్యక్షుడు వందనాల రమణ, పల్ల రాంబాబు, బొల్లు త్రినాధరావు, మాత నవీన్, వరుపుల గిరి తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

విజయనగరం టౌన్: విజయనగరం మండలం ద్వారపూడిలో జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ శుక్రవారం పర్యటించి వితంతు పింఛన్లను పంపిణీ చేశారు. మొదటిసారి పింఛన్ అందుకుంటున్న వితంతు మహిళలు ఆనందాన్ని వ్యక్తం చేసారు.

ద్వారాపూడి లో మొత్తం 412 మంది పింఛన్ దార్లు ఉండగా 142 మంది వితంతు పింఛన్లు అందుకుంటున్నారు. గ్రామం లో కొత్తగా 10 మంది వితంతువులకు పింఛన్ మంజూరైంది.

చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్:

ద్వారపూడిలో చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. సంపద ఎలా తయారవుతున్నదీ పరిశీలించారు. వేస్ట్ నుండి తయారైన ఎరువును పరిశీలించారు. ఎక్కడ, ఎలా విక్రయిస్తున్నదీ ఆరా తీశారు. నర్సరీ లను పెంచే వారితో మాట్లాడుకుని వారికి విక్రయించడం ద్వారా ఆదాయాన్ని పొందవచ్చునని తెలిపారు. సంపద తయారీ పై శనివారం జిల్లాలోనున్న ఎం.పి.డి.ఓ లకు ఒక్క రోజు శిక్షణా కార్యక్రమాన్ని ద్వారపూడి కేంద్రం వద్ద నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఏ పి.డి శ్రీనివాస్, డి.పి.ఓ మల్లిఖార్జున రావు, ఎం.పి.డి ఓ గంట వెంకట రావు, డిప్యూటీ సి.ఈ.ఓ, తహసీల్దార్ కూర్మనాథ్, గ్రామ సర్పంచ్ ఆది లక్ష్మి, వెలుగు ఏపీఎం , సి సి లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పట్టణంలో భారీ వర్షం

లోతట్టు ప్రాంతాలు జలమయం

విశాలాంధ్ర - విజయనగరం టౌన్: పట్టణంలో శుక్రవారం రాత్రి భారీ వర్షం కురిసింది. ఉరుములు, మెరుపులుతో గంట పాటు దంచి కొట్టింది. దీంతో అనేక ప్రాంతాలు జలమయం అయ్యాయి. మార్కెట్ వీధులు చెరువులను తలపించాయి. ఎక్కడిక్కడ నీరు నిలిచిపోవడం, కొన్ని కాలనీల్లో ఇళ్లల్లోకి నీరు వెళ్లడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. కాలువల్లో పేరుకుపోయిన చెత్త కారణంగా కొన్ని గంటల పాటు రోడ్లపై మురుగు నీరు ఉండిపోయింది.అనేక ప్రాంతాలలో రోడ్లపైఉన్న గుంతల్లోనీరు నిల్వ ఉండిపోవడంతో వాహనదారులు అనేక ఇబ్బందులు పడ్డారు. ఆకస్మితంగా కురిసిన వర్షం కారణంగా చిరు దుకాణదారులు అనేక సమస్యలను ఎదుర్కొన్నారు. దూర ప్రాంతాలలో ఉద్యోగాలు చేసే వారు రాత్రి వర్షం కారణంగా ఇబ్బంది పడుతూ తమ ఇళ్లకు చేరుకున్నారు. అయితే గత రెండు, మూడు రోజులుగా భానుడు తన ప్రతాపాన్ని చూపుతున్నాడు. పగటి ఉష్ణోగ్రతలు ఇంచుమించుగా వేసవి కాలాన్ని తలపించాయి. ఆదివారం కురిసిన వారు వర్షం కారణంగా పట్టణ వాసులందరికీ కాస్త ఉపశమనం కలిగించింది.

పశుసంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులుగా దామోదరరావు

విశాలాంధ్ర, విజయనగరం, కంటోన్మెంట్ : జిల్లా పశు సంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ డా. వై.వి.రమణ గత నెల 31/ 7 /25 పదవి విరమణ పొందారు. ఆయన స్థానంలో సంయుక్త సంచాలకులుగా డా.ఎన్. దామోదర్ రావు బాధ్యతలు తీసుకున్నారు.

గడ్డిమందు తాగి వ్యక్తి మృతి

విశాలాంధ్ర - శృంగవరపుకోట రూరల్: ఎస్ కోట మండలం సీతారాంపురం గ్రామానికి చెందిన తమటపు దేముడు బాబు తాగుడుకు బానిసత్వంతో ఊరిలో అప్పులు చేసి, అవి తీర్చలేక గడ్డి మందు సేవించి మృతి చెందాడు. కోట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. దేవుడు బాబు గతంలో తాగుడుకు అలవాటుపడి అప్పులపాలయ్యాడు. ఇటీవల యస్ కోటలో గడ్డి మందు కొని, వెంకటరమణపేట దగ్గర్లోని ఎండపల్లి చెరువు వద్ద దాన్ని సేవించాడు. తర్వాత అస్వస్థతతో విశాఖపట్నంలోని కె.జి.హెచ్. హాస్పిటల్లో చికిత్స పొందుతూ లక్ష్మి వారం రాత్రి 8:50 గంటలకు మరణించాడు. అతని భార్య తమటపు దేవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నారు.

మహిళలకు అండగా శక్తి వారియర్స్ టీం: ఎస్సై బి.దేవి

విశాలాంధ్ర - విజయనగరం టౌన్: మహిళలకు అండగా శక్తి వారియర్స్ టీం పనిచేస్తుందని ఒకటో పట్టణ ఎస్సై బి దేవి అన్నారు. జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాలతో మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పి గోవిందరావు ఆధ్వర్యంలో శుక్రవారం తోట పాలెం ల ఉన్న శ్రీ చైతన్య కళాశాల ప్రాంతంలో విద్యార్థినిలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బి దేవి మాట్లాడుతూ మహిళలంతా శక్తి యాప్ డౌన్లోడ్ చేసుకోవాలన్నారు. దీని ద్వారా మహిళలకు ప్రమాదాలు జరగకుండా

ఉపయోగపడు తుందన్నారు. మహిళలకు జరిగే ప్రమాదాలకు నిరంతరం శక్తి టీం అందుబాటులో ఉంటుందన్నారు. ప్రస్తుతం మహిళల కోసం సెల్ఫ్ డిఫెన్స్, టెక్నిక్స్ నేర్పించేందుకు శక్తి వారియర్స్ టీం సిద్ధంగా ఉందన్నారు. మహిళలపై జరిగే అఘాయిత్యాలపై ఫిర్యాదు అందిన వెంటనే కేసులు నమోదు చేస్తామన్నారు. ప్రస్తుతం మహిళా విద్యార్థులు కూడా తమ దృష్టి అంతా కేవలం విద్య పైనే కేంద్రీకరించాలన్నారు. ప్రతి విద్యార్థి చిన్ననాటి నుండే ఒక మంచి గమ్యాన్ని ఎంచుకోవాలన్నారు. విద్యార్థి దశలో ఉన్నత స్థితిలో చేరుకొని తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకువచ్చేందుకు ప్రయత్నం చేయాలన్నారు.

అన్ని ప్రాంతాల్లో మౌళిక సదుపాయాలు

విశాలాంధ్ర -విజయనగరం :ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించి అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామని విజయనగరం నగరపాలక సంస్థ సహాయ కమిషనర్ కిల్లాన అప్పలరాజు అన్నారు. శుక్రవారం 43 వ డివిజన్ 52వ నెంబర్ సచివాలయం నుండి ప్రారంభమైన వార్డు పర్యటన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక సమస్యలను డివిజన్ కార్పొరేటర్ దాసరి సత్యవతి సహాయ కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. అలాగే డివిజన్ లో పర్యటించి ఎక్కడెక్కడ సమస్యలు ఉన్నాయో వాటిని గుర్తించారు. ముఖ్యంగా వీధి దీపాలు 38 వెలగడం లేదని స్థానికులు చెప్పడంతో వెంటనే వాటి మరమ్మతులను పూర్తి చేసి ఈరోజు 10 లైట్లు వెలిగేటట్లు చూడాలని మిగిలినవి ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించాలని సహాయ కమిషనర్ సిబ్బందికి ఆదేశించారు. అలాగే కాలువలు,రహదారి సమస్యలు వంటివి ఆయన దృష్టికి వచ్చాయి. అనంతరం కార్పొరేటర్ దాసరి సత్యవతి మీడియాతో మాట్లాడుతూ తమ డివిజన్లో 20 లక్షల రూపాయలు అభివృద్ధి పనులు నిమిత్తం కేటాయించడం జరిగిందన్నారు. వాటితో అవసరమైన రహదారులు కాలువలను నిర్మించి సమస్యలు లేని డివిజన్ గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. స్థానిక సమస్యలను సహాయ కమిషనర్ దృష్టికి తీసుకు వెళ్ళామని చెప్పారు. సహాయ కమిషనర్ కిల్లాన అప్పలరాజు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ మరియు కమిషనర్ ఆదేశాలతో వార్డు పర్యటనలు చేపడుతున్నామన్నారు. ఇక్కడ గుర్తించిన సమస్యలను పరిష్కరించేందుకు అధిక ప్రాధాన్యత ఇస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో టిపిఓ అప్పలరాజు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఉద్యోగులకు సేవలే గుర్తింపునిస్తాయి: కలెక్టర్

విశాలాంధ్ర,విజయనగరం, కంటోన్మెంట్: ప్రభుత్వ ఉద్యోగులకు సర్వీస్ లో ఉన్నపుడు వారు చేసిన సేవలే గుర్తింపునిస్తాయని జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్. అంబేద్కర్ తెలిపారు. పశు సంవర్ధక శాఖలో జాయింట్ డైరెక్టర్ గా పని చేసి జులై 31 న పదవీ విరమణ చేసిన డా.వై.వి రమణ వీడ్కోలు సభ లో శుక్రవారం కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డా. రమణ అంకిత భావం తో పని చేసారని, కలెక్టర్ గా ఏ రోజు అతని సేవల వలన ఇబ్బంది పడలేదని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విశ్రాంత జె.డి ని కలెక్టర్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో పశు సంవర్ధక శాఖ లో జెడి లు గా పని చేసి రిటైర్ అయిన పలువురు అధికారులు, శాఖ అధికారులు పాల్గొన్నారు.

పెన్షన్ల పంపిణీని పరిశీలించిన నగరపాలక కమిషనర్

విశాలాంధ్ర - విజయనగరం: ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ నగరవ్యాప్తంగా ఈరోజు సాయంత్రం 6 గంటలకు 95.22% నమోదైనట్లు విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య స్పష్టం చేశారు. శుక్రవారం ఉదయం నుండి నిర్వహిస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ ప్రక్రియను ఆయన పరిశీలించారు. ఉదయం పలు ప్రాంతాలలో పర్యటిస్తూ సచివాలయ కార్యదర్శులు అందిస్తున్న పింఛన్ల విధానాన్ని గమనించారు. కొంతమంది లబ్ధిదారులకు పింఛన్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరవ్యాప్తంగా 22,848 మంది పింఛన్ దారులు ఉన్నారని వారిలో సాయంత్రం 6 గంటలకు 21,755 మందికి పింఛన్లను పంపిణీ చేయడం జరిగింది అన్నారు. మిగిలిన 1,093 మందికి కూడా పింఛన్లను పంపిణీ చేసేందుకు అవసరమైన ఏర్పాట్లు చేపడుతున్నామన్నారు.

విశ్వకర్మ రుణాలు అందించండి

విశాలాంధ్ర - విజయనగరం ఫోర్ట్: నాయీ బ్రాహ్మణులకు విశ్వ కర్మ రుణాలు సిబిల్ స్కోర్ పేరుతో అందడం లేదని ప్రదీప్ నగర్‌లో లీడ్ బ్యాంకు మేనేజర్‌ను ఆంధ్రప్రదేశ్ నాయీ బ్రాహ్మణ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు టి.వి.దుర్గారావు కలసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మా వృత్తి లోకి కార్పొరేట్ శక్తులు ప్రవేశించి మా వృత్తి ని మాకు దూరం చేస్తున్నాయని, వారితో పోటీపడలేక, ఆన్లైన్ బ్యాంకింగ్, ప్రైవేట్ ఫైనాన్స్ లలో అప్పులు చేసి వారి వేధింపులు తట్టుకోలేక

ఆత్మ హత్యలు చేసుకున్న సంఘటనలు కూడా ఉన్నాయన్నారు. ఈ లాంటి పరిస్థితులలో విశ్వ కర్మ యోజన ఆదుకుంటున్నదని ఆదేశించామన్నారు. కానీ మాకు సిబిల్ స్కోర్ పేరుతో రుణాలు అందడం లేదని వాపోయారు. ప్రభుత్వం మాకు న్యాయం చేసి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాత పూడి సన్నీ బాబు, సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బాబు షూరిటీ-మోసం గ్యారంటీలో శంబంగి

విశాలాంధ్ర - బొబ్బిలి : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు ఎన్నికల హామీల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో తీవ్రంగా విఫలం చెందారని మాజీ ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు అన్నారు. పురపాలక

సంఘం పరిధిలో గల 12వ వార్డులో మాజీ ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు పట్టణ వైసీపీ నాయకులతో కలిసి చంద్రబాబు మేనిఫెస్టోను గుర్తుకు చేస్తూ ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు గుర్తుకు చేస్తూ చంద్రబాబు చేసిన మోసాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లాపార్టీ ప్రధాన కార్యదర్శి శంబంగి వేణుగోపాలనాయుడు, పట్టణ పార్టీ అధ్యక్షుడు చోడగంజి రమేష్ నాయుడు,మాజీ మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళీకృష్ణరావు,వార్డు ఇంచార్జ్ మండల జనార్ధనరావు,వైసీపీ సీనియర్ నాయకులు ఇంటి గోపాలరావు,తూముల భాస్కరరావు,వివిధ వార్డు ఇంచార్జ్ లు,వైసీపీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

తల్లి పాల వారోత్సవాలు పోస్టర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర - విజయనగరం, కంటోన్మెంట్: మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ,విజయనగరం జిల్లా ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చేతుల మీదుగా శుక్రవారం తల్లి పాల వారోత్సవాలు పోస్టర్ ఆవిష్కరణ చేసారు. బీ పీ ఎన్ ఐ సంస్థ(భారతదేశ తల్లిపాల సంస్కృతి ప్రోత్సాహక నెట్ వర్క్) స్థిరమైన మద్దతు ఇచ్చే వ్యవస్థలను ఏర్పరిచి, తల్లిపాల సంస్కృతి ప్రోత్సాహానికి ప్రాధాన్యత ఇద్దాం అను అంశాన్ని ఈ సంవత్సరం 2025 తల్లిపాల వారోత్సవాల సందేశంగా ప్రకటించారని, తల్లిపాల ప్రాముఖ్యతను తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్జేడి శ్రీమతి జి.చిన్మయి దేవి, ఐసిడిఎస్ పిడి టి.విమలా రాణి, సిడిపిఓలు జి.ప్రసన్న,ఎన్ ఆరుద్ర ,ఉమాభారతి, తదితరులు పాల్గొన్నారు.

రైతుల కోసం ఎంతవరకైనా పోరాడుతా..

ఎమ్మెల్సీ ఇందుకూరి రఘు రాజు

విశాలాంధ్ర - శృంగవరపుకోట: మండలంలోని బొడ్డవరలో ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రఘురాజు మాట్లాడుతూ జిందాల్ నిర్వాసితులు గత 43 రోజుల నుంచి నిరసన తెలుపుతున్న అధికారులు కానీ ప్రభుత్వం గానీ ఎందుకు పట్టనట్లు ఉంటుందో అర్థం కాలేదన్నారు. ప్రభుత్వం 2007-08 లో ఎకరానికి రూ.200500/- , భూమి విలువకు సమానమైన షేర్లు, ఇంటికొక ఉద్యోగం, పూర్తి వసతుల తో కూడిన ఇళ్లు మరియు పూర్తి ఆర్.అండ్.ఆర్ ప్యాకేజీ ఇస్తామన్న మాటలు నేడు పెడచెవిని పెట్టారు అన్నారు. పేద గిరిజనులు హరిజనులు తమ న్యాయమైన పోరాటముకు తమ హక్కులు సాధన కొరకు శాంతియుతంగా పోరాటం చేయుటకు పోలీసులకు పలుమార్లు దరఖాస్తు చేసుకున్న సరే తిరస్కరిస్తున్నారన్నారు. పోలీసులు జిందాలకు సంబంధించిన రైతులకు ఫోన్లు చేసి బెదిరిస్తున్న సంఘటనలు తమ దృష్టికి వచ్చాయి అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇప్పటికే రైతులకుసీపీఎం,కాంగ్రెస్, వైస్సార్సీపీ పార్టీలు మద్దతు ప్రకటించాయన్నారు. మరియు స్వచ్ఛంద సంస్థలు కూడా వచ్చి రైతులకు సంఘీభావం తెలిపాయి అన్నారు. మాజీ ఎమ్మెల్యేలు అయినటువంటి కడుబండి శ్రీనివాసరావు శోభ హైమావతి కూడా రైతులకు అండగా నిలబడతాం అనడం సంతోషం కలిగించింది అన్నారు. మరి ఈరోజు జనసేన పార్టీ కూడా వచ్చి రైతుల సమస్యలు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు తెలియజేస్తామన్నారు. త్వరలో నే ముఖ్యమంత్రిని కలిసి రైతుల సమస్యల ను వివరిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. దేశ రాజధాని ఢిల్లీకి సైతం జిందాలు నిర్వాసితుల సమస్యలను తీసుకువెళ్లాను అన్నారు. పేద గిరిజన హరిజన రైతుల కోసం ఎంతవరకైనా వెళ్తాను ఎంత పోరాటానికైనా వెనుకడుగు వేయమని ,రైతులకు అండగా నిలుస్తానని భరోసా ఇచ్చారు. రైతులు న్యాయమైన పోరాటం త్వరలోనే విజయాన్ని అందుకుంటుంది ఎమ్మెల్సీ రఘురాజు అన్నారు.